W W W.EPAPER.MAHADAILY.COM

మహా పత్రిక

ఖమ్మం

24-12-2025

భద్రాద్రి కొత్తగూడెం





# సింగరేణికి బలం కార్మికులే..

## సింగరేణి ఇన్చార్జి చైర్మన్ కృష్ణ భాస్కర్

సింగరేణి సంస్థ బలం కేవలం ఉత్పత్తిలో కాదని తరతరాల శ్రమ క్రమశిక్షణ పరస్పర నమ్మకంతో పనిచేస్తున్న కార్మికులేనని ఇన్చార్జి సీఎండీ డి.కృష్ణ భాస్కర్ అన్నారు. 137 సంవత్సరాలుగా ఈ సంస్థ దృఢంగా నిలబడటం వెనక వీరి కృషి ఉందని పేర్కొన్నారు. సింగరేణి ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా సింగరేణి భవన్ లో మంగళవారం జరిగిన కార్యక్రమంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు.



04

## బీఆర్ఎస్ నేతలకు

# ప్రజలే బుద్ధి చెబుతారు



## తెలంగాణ రైజింగ్‌ను చూసి ఓర్వలేకనే

## కేసీఆర్ విషం కక్కుతున్నారు

- అసెంబ్లీ అంటే కేసీఆర్‌కు ఎందుకంత భయం?
- 'తోలు తీస్తాం' అంటే చూస్తూ ఊరుకోం
- ఇందిరమ్మ రాజ్యంతోనే పేదల సంక్షేమం
- ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క



తెలంగాణ రాష్ట్రంలో ప్రజా ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ పథకాలకు ఆకర్షితులై ప్రజలు కాంగ్రెస్ వైపు నిలబడ్డారని, ఇటీవలి సర్పంచ్ ఎన్నికల్లో 85 శాతం మంది కాంగ్రెస్ మద్దతు దారులను గెలిపించడమే ఇందుకు నిదర్శనమని డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క అన్నారు. ఖమ్మం జిల్లా తల్లాడ మండలం పాత పినపాక గ్రామంలో పలు విద్యుత్ సబ్ స్టేషన్ల పనులకు శంకుస్థాపన చేసిన అనంతరం ఏర్పాటు చేసిన బహిరంగ సభలో ఆయన ప్రసంగించారు. బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ చేసిన వ్యాఖ్యలపై తీవ్రస్థాయిలో మండిపడుతూ, ప్రజాస్వామ్యంలో విమర్శలు హుందాగా ఉండాలని హితవు పలికారు.

08

తల్లాడ, మహా



08

## సత్తుపల్లి నియోజకవర్గంలో విద్యుత్ వెలుగులు

సత్తుపల్లి నియోజకవర్గ ప్రజలకు నాణ్యమైన, నిరంతరాయమైన విద్యు త్ అందించడమే లక్ష్యంగా తెలంగాణ ప్రభుత్వం భారీ నిధులను వెచ్చిస్తోంది. మంగళవారం నాడు నియోజకవర్గం లోని వివిధ మండలాల్లో నూతన విద్యుత్ సబ్-స్టేషన్ల నిర్మాణానికి ఉప ముఖ్య మంత్రి, ఇంధన శాఖ మంత్రి మల్లు భట్టి విక్రమార్క ఆధ్వర్యంలో అధికారికంగా శంకుస్థాపన కార్యక్రమం నిర్వహించబడింది.



03

## నూతన సీసీ రోడ్డుకు భూమి పూజ

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మణుగూరు మున్సిపాలిటీ పరిధిలోని మటన్ మార్కెట్ వద్ద నూతనంగా నిర్మించనున్న సీసీ రోడ్డుకు ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు మంగళవారం భూమి పూజ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఆయన మాట్లాడుతూ.. పట్టణాభివృద్ధి దిశగా ప్రభుత్వం మౌలిక సదుపాయాల విస్తరణకు ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తోందని తెలిపారు.



09

## కిన్నెరసాని ప్రకృతి సౌందర్యాన్ని ప్రపంచానికి తెలియజేయాలి

### జిల్లా కలెక్టర్ జితేష్ పాటిల్

కిన్నెరసాని ప్రకృతి సౌందర్యాన్ని ప్రపంచానికి తెలియజేయాలి అని జిల్లా కలెక్టర్ జితేష్ పాటిల్ పిలుపునిచ్చారు. ఏరు రివర్ ఫెస్టివల్‌లో భాగంగా మంగళవారం ఆళ్లపల్లి మండలం రాయపాడు గ్రామం నుండి మొతలగూడెం వరకు కిన్నెరసాని రివర్ వాక్ కార్యక్రమాన్ని విజజయవంతంగా నిర్వహించారు.

FOLLOW: @ANNTELUGU
24-12-2025
WWW. EPAPER.MAHAADAILY.COM
భద్రాద్రి కొత్తగూడెం
మహా పత్రిక
ANN తెలుగు




# సెయింట్ మేరిస్‌లో సెమీక్రిస్మస్ వేడుకలు



**దమ్మపేట ,మహా:** క్రైస్తవులు ఆరాధ్యంగా భావించే ఏసు క్రీస్తు జన్మదిన సంబరాలను మండల వ్యాప్తంగా వైభవంగా జరుపుకుంటున్నారు. దీనిలో భాగంగానే స్థానికంగా ఉన్న సెయింట్ మేరిస్ హైస్కూలు యందు మంగళవారం సెమీక్రిస్మస్ వేడుకలను ఫాదర్ రాజారత్నం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ నెల 25న జరుపుకునే క్రిస్మస్ వేడుకలు అత్యంత వైభోగం తో ప్రతి ఒక్కరూ జరుపుకోవాలని , ముందస్తుగా పాఠశాల విద్యార్థుల చేత సెమీక్రిస్మస్ పండుగను పాఠశాల ఆవరణలో విద్యార్థుల తల్లిదండ్రుల నడుమ ఆట పాటలతో ఆహ్లాదకరంగా జరిపారు. నేటి నుండి మూడురోజులపాటు విద్యార్థుల కు సెలవు దినాలుగా ప్రకటించారు. ఆట పాటలలో ,వివిద పోటీలలో విజేతలైన వారికి బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు ,సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# బాగున్న రోడ్డుపై ప్యాచ్‌లేంటి?



**నాసిరకం బీటీతో ప్రజల ప్రాణాలతో చెలగాటం**

**మరమ్మత్తుల పేరుతో రోడ్డు ఆగమాగం**

**క్రాస్ రోడ్డు వద్ద వాహనదారుల ఇబ్బందులు**

**ఖమ్మం రూరల్, మహా:** ఖమ్మం నగరంలోని అత్యంత రద్దీగా ఉండే ఖమ్మం-వరంగల్ క్రాస్ రోడ్డు వద్ద ఆర్ అండ్‌బి అధికారులు చేపట్టిన మరమ్మత్తు పనులు ఇప్పుడు వివాదాస్పదంగా మారాయి. గతంలో వాహనాల రాకపోకలకు ఎంతో అనుకూలంగా ఉన్న రోడ్డును బాగు చేస్తామంటూ వచ్చిన అధికారులు, నాసిరకం పనులతో దాన్ని మరింత అధ్వాన్నంగా మార్చేశారని స్థానికులు మండిపడుతున్నారు. నిత్యం వేలాది వాహనాలు ప్రయాణించే ఈ కూడలిలో అధికారుల నిర్లక్ష్యం కారణంగా వాహనదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఖమ్మం-వరంగల్ క్రాస్ రోడ్డు వద్ద రోడ్డు పరిస్థితిపై స్థానికుల నుంచి తీవ్ర నిరసన వ్యక్తమవుతోంది. వాస్తవానికి ఈ ప్రాంతంలో రోడ్డు గతంలోనే బాగున్నప్పటికీ, ఆర్ అండ్ బి అధికారులు అనవసరంగా ప్యాచ్ వర్క్ పనులు చేపట్టి ఉన్న రోడ్డును పాడు చేశారని విమర్శలు వస్తున్నాయి. కేవలం నిధుల దుర్వినియోగం కోసమే బాగున్న రోడ్డుపై మరమ్మత్తులు చేస్తున్నారనే అనుమానాలను స్థానికులు వ్యక్తం చేస్తున్నారు. దీనికి తోడు, ఈ పనుల్లో ఏమాత్రం నాణ్యత పాటించకపోవడం గమనార్హం. ఈ మరమ్మత్తుల్లో అత్యంత నాసిరకం బీటీ ని ఉపయోగించడం వల్ల, పనులు పూర్తయిన రెండు రోజులకే రోడ్డు పరిస్థితి దారుణంగా తయారైంది. వేసిన ప్యాచ్‌లు లేచిపోయి రోడ్డుపై పెద్ద పెద్ద గుంటలు ఏర్పడ్డాయి. దీంతో ప్రయాణికులు, ముఖ్యంగా ద్విచక్ర వాహన దారులు ఈ గుంటల వల్ల ప్రమాదాలకు గురయ్యే అవకాశం ఉందని భయాందోళన వ్యక్తం చేస్తున్నారు. బాగున్న రోడ్డును మరమ్మత్తుల పేరుతో 'ఆగం' చేయడమేంటని వారు అధికారులను నిలదీస్తున్నారు. ప్రస్తుతం ఏర్పడిన గుంటల వల్ల ఈ ప్రాంతంలో ట్రాఫిక్ సమస్యలు కూడా తలెత్తుతున్నాయి. అధికారులు తక్షణమే స్పందించి, నాసిరకంగా జరిగిన పనులపై విచారణ జరపాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు. అస్తవ్యస్తంగా మారిన ఈ రోడ్డుకు తక్షణమే శాశ్వత ప్రాతిపదికన నాణ్యమైన మరమ్మత్తులు చేసి, వాహనదారుల ఇబ్బందులను తొలగించాలని వారు కోరుతున్నారు. లేనిపక్షంలో ఆందోళనలు ఉధృతం చేస్తామని స్థానిక ప్రజలు హెచ్చరిస్తున్నారు.

# క్యాన్సర్ బాధితురాలికి మేవా కమిటీ ఆర్థికసాయం



**బూర్గంపహాడ్ మహా:** బూర్గంపహాడ్ మండలం సారపాక గ్రామానికి చెందిన ముస్లిం ఎంపవర్మెంట్ వెల్ఫేర్ అసోసియేషన్ (మేవా) వెల్ఫేర్ సొసైటీ ఆధ్వర్యంలో బూర్గంపహాడ్ మండల కేంద్రానికి చెందిన షేక్. ఆశ వైద్య ఖర్చులకోసం 10000 వేల రూపాయలు ఆర్థిక సహాయం అందించడం జరిగింది. గత కొంత కాలం గా అనారోగ్యంతో బాధపడుతున్న ఆశ అనే మహిళ నోటి క్యాన్సర్ అని నిర్ధారణ అయింది మెరుగైన వైద్యం కోసం హైదరాబాద్ తీసుకెళ్లి అక్కడ చికిత్స అందిస్తున్నారు ప్రస్తుతం ఆమె చికిత్సకు అధిక వైద్య ఖర్చులు అవసరమవుతున్నాయి నిరుపేద కుటుంబం అవడంతో విషయం తెలుసుకున్న మేవా వెల్ఫేర్ అసోసియేషన్ కమిటీ సభ్యులు ఆశ గారిని వారి కుటుంబ సభ్యులను ఓదార్చి మేవా వెల్ఫేర్ సొసైటీ తరుపున రూ. 10,000ల ఆర్దిక సహాయం ను అందజేశారు ఈ సందర్భంగా కమిటీ సభ్యులు మాట్లాడుతూ బూర్గంపాడు చెందిన ఇమామ్ మౌజాన్ గారు మా కమిటీ సభ్యుల దృష్టికి ఈ సమస్యని తేవటంతో అప్పుడు కమిటీ సభ్యుల తీర్మానం మేరకు మావంతు చిన్న ఆర్థిక సహాయం చేశామని ఆమె త్వరగా కోలుకోవాలని ఆ అల్లా సుభానుతాలను వేడుకుంటున్నాం అన్నారు ఈ కార్యక్రమంలో అధ్యక్షులు మహమ్మద్ ముస్తఫా గ్రామ పెద్దలు షేక్ దస్తగిరి. షేక్ ఇమామ్ కమిటీ సభ్యులు సోహెల్ పాషా. సైదుద్దీన్. సలీం తదితరులు పాల్గొన్నారు

# కోయగూడెం ఓసి లో సింగరేణి డే బహిష్కరణ

**మణుగూరు, మహా:** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మణుగూరు ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో విద్యార్థులకు సరిపడా లెక్చరర్లు లేక విద్యాభ్యాసం తీవ్రంగా దెబ్బతింటోందని భారత విద్యార్థి ఫెడరేషన్ (ఎస్ఎఫ్ఐ) జిల్లా ఉపాధ్యక్షులు మాదాసు అఖిల్ ఆందోళన వ్యక్తం చేశారు. ఎస్ఎఫ్ఐ మణుగూరు మండల కమిటీ ఆధ్వర్యంలో కళాశాలపై నిర్వహించిన సర్వేలో అనేక సమస్యలు బయటపడ్డాయని తెలిపారు. ఈ సందర్భంగా మంగళవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ.. సెమిస్టర్ పరీక్షలు సమీపిస్తున్న సమయంలో కూడా అవసరమైన సంఖ్యలో అధ్యాపకులు లేకపోవడం వల్ల విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. ఒక్కో అధ్యాపకుడు రెండు నుంచి మూడు సబ్జెక్టులు బోధించాల్సిన పరిస్థితి ఏర్పడటంతో అధ్యాపకులు తీవ్ర ఒత్తిడికి లోనవుతున్నారని పేర్కొన్నారు. కామర్స్ విభాగంలో ఇద్దరు అధ్యాపకులు అవసరమైనప్పటికీ ఒకరు రిటైర్ అయి మూడు నెలలు గడుస్తున్నా ఆ పోస్టును ఇప్పటివరకు భర్తీ చేయకపోవడం ఉన్నతాధికారుల నిర్లక్ష్యాన్ని వెల్లడిస్తోందని విమర్శించారు. అలాగే తెలుగు విభాగంలో ఒకే ఒక అధ్యాపకుడు ఉండడంతో అన్ని తరగతులకు ఆయనే బోధించాల్సి వస్తూ, విద్యార్థులకు సరైన బోధన అందడం లేదని తెలిపారు. అధ్యాపకుల కొరత కారణంగా విద్యార్థులు పరీక్షల్లో ఉత్తీర్ణత సాధించే పరిస్థితి లేకుండా పోతోందన్నారు. కళాశాలలో ఖాళీగా ఉన్న లెక్చరర్ పోస్టులను భర్తీ చేయడానికి కమిషనరేట్‌కు ప్రతిపాదనలు పంపాల్సిన బాధ్యత ప్రిన్సిపల్‌పై ఉన్నప్పటికీ ఈ విషయంలో తీవ్ర అలసత్వం చూపుతున్నారని ఆరోపించారు. కళాశాల ప్రాంగణంలో ఉన్న మూత్రశాలలు పరిశుభ్రంగా లేక విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారని, విద్యార్థుల పట్ల ప్రిన్సిపల్ పర్యవేక్షణ కూడా సరిగా లేదని విమర్శించారు. కనీసం పరీక్షల కాలం వరకు అయినా ఆయా సబ్జెక్టులకు గెస్ట్ ఫ్యాకల్టీని నియమించాలని, అనంతరం ఖాళీగా ఉన్న పర్మినెంట్ లెక్చరర్ పోస్టులను వెంటనే భర్తీ చేయాలని డిమాండ్ చేశారు.



## రఘునాథపాలెం తండాల్లో

# కాంగ్రెస్ శ్రేణుల దౌర్జన్యం

**అధికార బలంతో చట్టాన్ని చేతుల్లోకి తీసుకుంటే ఊరుకోం**

**దాడులు ఆపకుంటే ఉద్యమిస్తాం**

**బిఆర్ఎస్ నగర అధ్యక్షులు పగడాల నాగరాజు,మండల అధ్యక్షుడు వీరు నాయక్**

**ఖమ్మం, మహా:** రఘునాథపాలెం మండలం జింకల తండా, రామ్ క్యా తండా గ్రామాల్లో బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తలపై కాంగ్రెస్ శ్రేణులు జరిపిన భౌతిక దాడులను ఖమ్మం నగర బీఆర్ఎస్ అధ్యక్షుడు పగడాల నాగరాజు, మండల అధ్యక్షుడు వీరు నాయక్ తీవ్రంగా ఖండించారు. రఘునాథపాలెం పోలీస్ స్టేషన్ ఎదుట నిర్వహించిన మీడియా సమావేశంలో వారు మాట్లాడుతూ, ఎన్నికల్లో విజయం సాధించిన ఆనందంలో ప్రతిపక్ష పార్టీ నాయకులపై దాడులకు దిగడం ప్రజాస్వామ్య విలువలకే విరుద్ధమని మండిపడ్డారు. గెలిచిన వెంటనే హద్దులు దాటి గొడవలకు దిగడం, భయభ్రాంతులకు గురిచేయడం కాంగ్రెస్ పార్టీ దుర్మార్గపు రాజకీయాలకు నిదర్శనమని వారు ఆవేదన వ్యక్తం చేశారు. ముఖ్యంగా ఈ నియోజకవర్గంలో ఎమ్మెల్యేగా ఉండి రాష్ట్ర మంత్రిగా కొనసాగుతున్న వ్యక్తి అండదండలతోనే కాంగ్రెస్ నాయకులు ఇలాంటి అహంకార పూరిత చర్యలకు పాల్పడుతున్నారని వారు ఆరోపించారు. అధికార బలం ఉంది కదా అని చట్టాన్ని చేతుల్లోకి తీసుకోవడం ఎట్టి పరిస్థితుల్లోనూ అంగీకరించేది లేదని స్పష్టం చేశారు. ఎన్నికల ఫలితాలను హుందాగా, శాంతియుతంగా స్వీకరించాల్సిన బాధ్యతను విస్మరించి, ప్రతిపక్షాన్ని అణచివేయాలనే కుట్రతోనే ఈ దాడులు నిర్వహిస్తున్నారని, ఇది రాజకీయ దౌర్భాగ్యానికి పరాకాష్ట అని వారు పేర్కొన్నారు. ఈ దాడుల ఘటనపై సంబంధిత పోలీసు అధికారులు తక్షణమే స్పందించి, బాధ్యులపై కఠినమైన చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు. బాధితులకు తక్షణమే న్యాయం చేయాలని, లేనిపక్షంలో బీఆర్ఎస్ పార్టీ తీవ్రంగా స్పందిస్తుందని హెచ్చరించారు. బీఆర్ఎస్ ఎప్పుడూ చట్టాన్ని గౌరవించే పార్టీయేనని, అయితే తమ నాయకులపై, కార్యకర్తలపై దాడులు జరిగితే మాత్రం చూస్తూ ఊరుకోబోమని వెల్లడించారు. ప్రభుత్వం వెంటనే చొరవ తీసుకుని ఈ ప్రాంతంలో శాంతిభద్రతలు నెలకొల్పాలని కోరారు. దాడులు ఆపకపోతే మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ ఆధ్వర్యంలో పార్టీ తరఫున ప్రజాస్వామ్యబద్ధంగా పెద్ద ఎత్తున ఉద్యమిస్తామని పగడాల నాగరాజు, వీరు నాయక్ హెచ్చరించారు.

# నత్తల మందు పంపిణీలో సర్పంచ్

**దమ్మపేట ,మహా :** గొర్రెల కు నత్తల మందు పంపిణీ కార్యక్రమంలో దమ్మపేట మహిళా సర్పంచ్ పగడాల రమాదేవి రాంబాబు మంగళవారం పాల్గొన్నారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ సర్పంచ్ గా ప్రమాణ స్వీకారం అనంతరం మొట్టమొదటి ప్రజాసేవా కార్యక్రమం చేపట్టినట్టు తెలిపారు. మూగ జీ జీవాలు వివిద రకాలైన వింత జబ్బులతో రోగాల బారిన పడి మృత్యువాత పడుతున్నాయన్నారు. అన్నీ తెలిసిన మానవులకు సేవ చేయడం అనేది ఎవరైనా చేస్తారులే గానీ ,నోరులేని మూగ జీవాల గురించి పట్టించుకునే వారు చాలా అరుదుగా ఉంటారన్నారు. అందుకోసం సీజనల్ గా వచ్చే వ్యాధుల నుండి పశువుల ను కాపాడలనే ఉద్దేశ్యం తో పశు వైద్యులు రాణిని సంప్రదించగా గొర్రెలకు నత్తల మందు పంపిణీ కార్యక్రమం చేపట్టాలని సూచించారని తెలిపారు.



# నరసింహ అవతారంలో భద్రాద్రి రాముడు

**మహా, బూర్గంపాడు (భద్రాచలం):** భద్రాచలంలో కొలువైన శ్రీ సీతారామచంద్ర స్వామి వారి దేవస్థానంలో శ్రీ వైకుంఠ ఏకాదశీ అధ్యయనోత్సవాలు వైభవం గా జరుగుతున్నాయి. ఉత్సవాల్లో భాగంగా రాములవారు రోజుకు ఒక అవతారంలో భక్తులను అనుగ్రహిస్తున్నారు. నాలుగో రోజు మంగళవారం ఉత్సవాల్లో భాగంగా స్వామివారు నరసింహ అవతారంలో భక్తులకు దర్శనమిచ్చారు. ప్రియభక్తుడైన ప్రహ్లాదుడిని అనేకవిధాలుగా బాధ పెట్టిన హిరణ్యకశిపుడు అనే రాక్షసుడిని సంహరించేందుకు నారాయణుడు నరసింహావ తారాన్ని ధరించాడని పురాణాల ద్వారా తెలుస్తుంది. ఈ అలంకరణలో స్వామిని దర్శిస్తే కుజ గ్రహ బాధలు తొలుగుతా యని భక్తుల విశ్వాసం.

# నూతన సీసీ రోడ్డుకు భూమి పూజ

**పట్టణాభివృద్ధికి మౌలిక సదుపాయాల విస్తరణ..**
**ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు**

**మణుగూరు, మహా :** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మణుగూరు మున్సిపాలిటీ పరిధిలోని మటన్ మార్కెట్ వద్ద నూతనంగా నిర్మించనున్న సీసీ రోడ్డుకు ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు మంగళవారం భూమి పూజ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఆయన మాట్లాడుతూ.. పట్టణాభివృద్ధి దిశగా ప్రభుత్వం మౌలిక సదుపాయాల విస్తరణకు ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తోందని తెలిపారు. మటన్ మార్కెట్ ప్రాంతంలో సీసీ రోడ్డు నిర్మాణం పూర్తయితే వ్యాపారులు, స్థానిక ప్రజలకు రాకపోకలు మరింత సౌకర్యవంతంగా మారతాయన్నారు. ప్రజల అవసరాలను దృష్టిలో ఉంచుకొని అభివృద్ధి పనులు నిరంతరం కొనసాగుతాయని స్పష్టం చేశారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ ప్రసాద్, ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ అరుంధతి, మైనారిటీ సెల్ అధ్యక్షులు రహీం పాషా, మండల అధ్యక్షులు పిరినాకి నవీన్, టౌన్ అధ్యక్షులు శివ సైదులు, శివాలయం చైర్మన్ కూచిపూడి బాబు, 14 టైర్ యూనియన్ అధ్యక్షులు ఈశ్వర్ రెడ్డి, స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు, పార్టీ నాయకులు, వ్యాపారులు పెద్ద సంఖ్యలో ప్రజలు పాల్గొన్నారు.



## గొర్రెలు, మేకల పెంపకందారులు జాగ్రత్తలు తీసుకోవాలి



**నేలకొండపల్లి, మహా:** గొర్రెలు, మేకల పెంపంకదారులు మూగ జీవాల పెంపకంలో ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలని చెరువుమాధారం పశు వైద్యాధికారి డాక్టర్. సాహిత్య సూచించారు. మండలం లోని అప్పలనరసింహాపురం లో మంగళవారం ఉచిత నట్టల నివారణ కార్యక్రమం ను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడారు... పెంపకందారులు ఆర్థిక స్వాలంభన సాధించేందుకు మూగ జీవాలను ఆరోగ్యంగా ఉంచుకోవాలని సూచించారు. ప్రభుత్వం పెంపకందారుల కు అనేక కార్యక్రమాలు చేపడుతుందని అన్నారు. సీజన్ లో ఎలాంటి వ్యాధులు రాకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ప్రతీ రైతు గొర్రెలకు, మేకలకు నట్టల నివారణ మందును త్రాగించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ మన్నె రాజశ్రీ, మాజీ సర్పంచ్ మన్నె నగేష్, ఎత్తిపోతుల పథకం చైర్మన్ యలగాల భూషయ్య, జెవీవో రామారావు, గోపాలమిత్ర లు బోయపాటి నారాయణరావు, వెంకటరావు తదితరులు పాల్గొన్నారు.

## బడి పిల్లలకు ఉచిత నేత్ర పరీక్షలు



**ఖమ్మం, మహా:** ఖమ్మం జిల్లాలోని ప్రభుత్వ విద్యాసంస్థల్లో చదువుతున్న విద్యార్థుల కంటి సమస్యలను తొలిదశలోనే గుర్తించేందుకు జిల్లా వైద్య ఆరోగ్య శాఖ గొప్ప ముందడుగు వేసింది. జిల్లాలోని అన్ని రకాల ప్రభుత్వ బడులలో ఆరవ తరగతి నుండి పదవ తరగతి వరకు చదువుతున్న పిల్లలందరికీ ఈ పరీక్షలు నిర్వహించాలని నిర్ణయించింది. ఖమ్మం జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి వైద్యులు డి. రామారావు తెలిపిన వివరాల ప్రకారం, ప్రభుత్వ పాఠశాలలు, ప్రభుత్వ సహాయం పొందే బడులు, గిరిజన సంక్షేమ, వెనుకబడిన తరగతుల సంక్షేమ, మైనారిటీ అలాగే సామాజిక సంక్షేమ పాఠశాలల్లో ఈ పరీక్షలు జరుగుతాయి. కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయాలు, మదర్సాలు వంటి ఇతర విద్యాసంస్థల్లోని విద్యార్థులకు కూడా ఈ సదుపాయం వర్తిస్తుంది. పిల్లల్లో ఉండే దృష్టి లోపాలను వెంటనే గుర్తించి అవసరమైన చికిత్స అందించడమే ఈ కార్యక్రమ ముఖ్య ఉద్దేశం. జిల్లాలోని అన్ని ప్రభుత్వ విద్యాసంస్థల్లో ఈ నేత్ర పరీక్షల కార్యక్రమం అమలు చేయబడుతుందని ఆయన పేర్కొన్నారు. ఈ పరీక్షల నిర్వహణకు పారా వైద్య నేత్ర అధికారులు బాధ్యత వహిస్తారు. వీరికి తోడుగా చిన్నపిల్లల ఆరోగ్య పరీక్షా బృందాలు పని చేస్తాయి. ప్రతి బృందంలో ఇద్దరు ఆశా కార్యకర్తలు సహాయకులుగా ఉంటారు. రోజుకు సుమారు రెండు వందల యాభై నుండి మూడు వందల మంది విద్యార్థులకు పరీక్షలు చేసేలా ప్రణాళిక రూపొందించారు. వైద్య బృందాల రాకపోకల కోసం ప్రత్యేక వాహన సౌకర్యం కల్పించారు. దీనివల్ల మారుమూల ప్రాంతాల్లోని పాఠశాలలకు కూడా వైద్య సేవలు సజావుగా అందుతాయి.

## మణుగూరు డిగ్రీ కళాశాలలో లెక్చరర్ల కొరత తీవ్రం



**మణుగూరు, మహా:** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మణుగూరు ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో విద్యార్థులకు సరిపడా లెక్చరర్లు లేక విద్యాభ్యాసం తీవ్రంగా దెబ్బతింటోందని భారత విద్యార్థి ఫెడరేషన్ (ఎస్ఎఫ్ఐ) జిల్లా ఉపాధ్యక్షులు మాదాసు అఖిల్ ఆందోళన వ్యక్తం చేశారు. ఎస్ఎఫ్ఐ మణుగూరు మండల కమిటీ ఆధ్వర్యంలో కళాశాలపై నిర్వహించిన సర్వేలో అనేక సమస్యలు బయటపడ్డాయని తెలిపారు. ఈ సందర్భంగా మంగళవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ.. సెమిస్టర్ పరీక్షలు సమీపిస్తున్న సమయంలో కూడా అవసరమైన సంఖ్యలో అధ్యాపకులు లేకపోవడం వల్ల విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. ఒక్కో అధ్యాపకుడు రెండు నుంచి మూడు సబ్జెక్టులు బోధించాల్సిన పరిస్థితి ఏర్పడటంతో అధ్యాపకులు తీవ్ర ఒత్తిడికి లోనవుతున్నారని పేర్కొన్నారు. కామర్స్ విభాగంలో ఇద్దరు అధ్యాపకులు అవసరమైనప్పటికీ ఒకరు రిటైర్ అయి మూడు నెలలు గడుస్తున్నా ఆ పోస్టును ఇప్పటివరకు భర్తీ చేయకపోవడం ఉన్నతాధికారుల నిర్లక్ష్యాన్ని వెల్లడిస్తోందని విమర్శించారు. అలాగే తెలుగు విభాగంలో ఒకే ఒక అధ్యాపకుడు ఉండడంతో అన్ని తరగతులకు ఆయనే బోధించాల్సి వస్తూ, విద్యార్థులకు సరైన బోధన అందడం లేదని తెలిపారు.

# సింగరేణికి బలం కార్మికులే..

## సింగరేణి ఇన్చార్జి చైర్మన్ కృష్ణ భాస్కర్

## సింగరేణి భవన్ లో ఘనంగా ఆవిర్భావ దినోత్సవ వేడుకలు





**భద్రాద్రి బ్యూరో, మహా:** సింగరేణి సంస్థ బలం కేవలం ఉత్పత్తిలో కాదని తరతరాల శ్రమ క్రమశిక్షణ పరస్పర నమ్మకంతో పనిచేస్తున్న కార్మికులేనని ఇన్చార్జి సీఎండీ డి.కృష్ణ భాస్కర్ అన్నారు. 137 సంవత్సరాలుగా ఈ సంస్థ దృఢంగా నిలబడటం వెనక వీరి కృషి ఉందని పేర్కొన్నారు. సింగరేణి ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా సింగరేణి భవన్ లో మంగళవారం జరిగిన కార్యక్రమంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. కార్మికుల భద్రత సంక్షేమం నైపుణ్యాభివృద్ధి ప్రధాన ప్రాధాన్యాలని స్పష్టం చేశారు. ఇప్పటికే అమలులో ఉన్న పథకాలను మరింత మెరుగుపరచడం, పని పరిస్థితులను మరింత సురక్షితంగా చేయడమే లక్ష్యమన్నారు. ప్రమాదాలను నివారించడమే లక్ష్యంగా ప్రతీ ఒక్కరం కృషి చేయాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. ఈ ఏడాది ఎన్నో వాతావరణ ప్రతికూలతలు, సాంకేతిక సవాళ్లు, మార్కెట్ మార్పులు ఉన్నప్పటికీ భద్రత ప్రమాణాలను పాటిస్తూ వనరులను సమర్థవంతంగా వినియోగించుకుంటూ ముందుకు సాగినట్లు గుర్తుచేశారు. ఈ ప్రయత్నంలో ప్రతీ గని కార్మికుడు, సూపర్ వైజర్, అధికారి చూపిన బాధ్యతలను ఆయన ప్రశంసించారు. రానున్న సింగరేణి భవిష్యత్ పై అందరం ప్రశ్నించుకోవాలని వాటికి సమాధానాలు వెతుక్కోవాల్సిన బాధ్యత మనదే అన్నారు. ఈ దిశలోనే ఉత్పత్తి సామర్థ్యం, సంస్థ స్థిరత్వం, భవిష్యత్తు అవకాశాల కోసం మన అనుభవం, సామర్థ్యంతో రాణించే ఇతర రంగాలపైనా దృష్టి సారిస్తున్నట్లు తెలిపారు. ఈ నేపథ్యంలో కీలక ఖనిజాలు అనుబంధ రంగాల్లో అవకాశాలు ఉన్నాయా అనే అంశాన్ని మనం పరిశీలించడం ప్రారంభించామన్నారు. ఇవి ఇంకా ఆలోచన దశలోనే ఉన్నప్పటికీ భవిష్యత్తును నిర్లక్ష్యం చేయకుండా ముందే సిద్ధమవ్వాలన్న భావనతోనే ప్రయత్నాలు సాగిస్తున్నామని వివరించారు. అలాగే ఇంధన రంగంలో జరుగుతున్న మార్పులను గమనిస్తూ పునరుత్పాదక శక్తి వంటి రంగాల్లో సింగరేణి ఏ పాత్ర పోషించగలదో అన్న దానిపై కూడా ఆలోచన చేస్తున్నట్లు వెల్లడించారు. సామాజిక బాధ్యతలో భాగంగా పరిసర ప్రాంతాల అభివృద్ధి, విద్య, ఉపాధి అవకాశాల విషయంలో సింగరేణి తన వంతు పాత్రను కొనసాగిస్తోందని వివరించారు. సింగరేణిలో మహిళా శక్తి పెరుగుతున్న తీరు, గనుల్లో, ఆపరేషన్లలో, రక్షణ బృందాల్లో మహిళల భాగస్వామ్యం సింగరేణి పరిణతికి గొప్ప సూచికగా అభివర్ణించారు. రెస్క్యూ జట్లు, గనుల నిర్వహణకు జాతీయ స్థాయిలో వచ్చిన గుర్తింపులతో స్ఫూర్తి పొందుతూ మన పనితీరును మరింతగా మెరుగు పరచుకోవాల్సిన అవసరాన్ని గుర్తుచేశారు. సరైన వేగంతో సరైన దిశలో పరస్పర విశ్వాసంతో ముందుకు సాగితే సింగరేణి తన సుస్థిరతను కాపాడుకుంటూ మారుతున్న కాలానికి తగినట్టుగా మారగలదన్న నమ్మకం ఉందని ఆయన భరోసా ఇచ్చారు. కార్యక్రమంలో ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్(కోల్ మూవ్మెంట్)బి.వెంకన్న, అడ్వైజర్ ఫారెస్ట్రీ మోహన్ పరిగెన్, జీఎం(కో ఆర్డినేషన్) టి.శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## బీటీపీఎస్‌లో టిజిపిఇ జేఏసి ధర్నా..



**మణుగూరు, మహా:** అణు విద్యుత్ రంగంలో ప్రైవేటు భాగస్వామ్యాన్ని కల్పించాలన్న కేంద్ర ప్రభుత్వ నిర్ణయాన్ని నిరసిస్తూ తెలంగాణ స్టేట్ పవర్ ఎంప్లాయిస్ (టిజిపిఈ) జేఏసి ఆధ్వర్యంలో బీటీపీఎస్‌లో మంగళవారం ధర్నా నిర్వహించారు. సుమారు గంటపాటు జరిగిన ఈ ఆందోళన కార్యక్రమంలో విద్యుత్ ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా ఉద్యోగులు నినాదా లు చేశారు. ఈ సందర్భంగా జేఏసి కన్వీనర్ యస్ శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ.. దేశ ప్రగతిలో కీలక పాత్ర పోషిస్తున్న ప్రభుత్వరంగ సంస్థలను ప్రైవేటీకరించడం సరికాదన్నారు. దేశ భద్రతతో ముడిపడి ఉన్న అణు ఇంధన రంగాన్ని కూడా ప్రైవేటు చేతుల్లోకి అప్పగించా లనుకోవడం ప్రమాదకరమని ఆందోళన వ్యక్తం చేశారు. ఈ ఆందోళన కార్యక్రమంలో తెలంగాణ పవర్ ఇంజనీర్స్ అసోసియేషన్ జెనకో అడిషనల్ సెక్రటరీ బి రవిప్రసాద్, టిజిపిఏఇఏ బ్రాంచ్ కార్యదర్శి నరేష్, కార్మిక సంఘం-1535 అధ్యక్షులు వి ప్రసాద్, కార్మిక సంఘం-1104 నాయకులు వెంకట్రాం, తెలంగాణ డిప్లమా ఇంజనీర్స్ అసోసియేషన్ నాయకులు వి అనిల్ తదితరులు పాల్గొన్నారు.

# కాయం రామకృష్ణ మెమోరియల్ ఫౌండేషన్ సేవలు అభినందనీయం



**పినపాక, మాహా:** కాయం రామకృష్ణ మెమోరియల్ ఫౌండేషన్ ట్రస్ట్ చైర్మన్ దొడ్డ అరుణ సేవలు అభినదనీయం అని ఆమరారం సర్పంచ్ కొట్టేం శోభ రాణి అన్నారు. మండల ప పరిధిలోని అమరారం గ్రామపంచాయతీ కొత్తూరు కాలనీలో మంగళవారం రామకృష్ణ మెమోరియల్ ఫౌండేషన్ ట్రస్ట్ ఆధ్వర్యంలో సేవా కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి అమరారం సర్పంచ్ కొట్టెం శోభారాణి ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు .ట్రస్ట్ చైర్మన్ అరుణ నేతృత్వంలో గ్రామస్తులకు దుస్తులు, దుప్పట్లు, చలి కోట్లు ఉచితంగా పంపిణీ చేయడం అభినందనీయమన్నారు.అనంతరం ట్రస్ట్ నిర్వాహకులు మాట్లాడుతూ, తమ సంస్థ ఆధ్వర్యంలో పేద ప్రజల కోసం మరిన్ని ఉచిత సేవా కార్యక్రమాలను నిరంతరంగా కొనసాగి స్తామని తెలిపారు. ముఖ్యంగా చలికాలంలో అవసరమైన దుస్తులు, దుప్పట్లు అందించడం ద్వారా నిరుపేద కుటుంబాలకు ఉపశమనాన్ని కలిగించడమే లక్ష్యమని పేర్కొన్నారు.సేవా కార్యక్రమం సందర్భంగా సహాయం అందుకున్న గ్రామస్తులు ట్రస్ట్ నిర్వాహకులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ఇటువంటి సేవా కార్యక్రమాలు గ్రామీణ ప్రాంతాల్లో పేదల జీవనానికి తోడ్పడతాయని వారు అభిప్రాయపడ్డారు. గ్రామీణ ప్రాంతాల్లో సామాజిక బాధ్యతతో ముందుకు వస్తున్న సేవా సంస్థల కృషి అభినందనీయమని స్థానికులు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ట్రస్ట్ చైర్మన్ కాయం అరుణ, కాయం భవాని, సోయం పప్పి, కాయం శేఖర్, కొట్టెం ప్రసాద్, బిజ్జ రామారావు, బిజ్జ రమేష్, సోయం సుదర్శన్, చింత ముత్తయ్య, రేగా సుదర్శన్, రేగా నారాయణ, తాటి సందీప్, రేగా సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.



# తెప్పోత్సవం,ముక్కోటి మహోత్సవాలకు విచ్చేసే భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా పటిష్టమైన చర్యలు చేపట్టాలి

**భద్రాచలం మహా:** జిల్లా ఎస్పీ రోహిత్ రాజు జిల్లాలోని పోలీసు అధికారులతో మంగళవారం నేర సమీక్షా సమావేశాన్ని ఏర్పాటు చేయడం జరిగింది.పోలీస్ హెడ్ క్వార్టర్స్ నందు గల కాన్ఫరెన్స్ హాలు నందు అధికారులతో సమావేశమయ్యారు.ముందుగా పంచాయితీ ఎన్నికలలో మరియు వర్టికల్స్ వారీగా ఉత్తమ ప్రతిభ కనబరిచిన పోలీసు అధికారులు,సిబ్బందికి జిల్లా ఎస్పీ ప్రశంసా పత్రాలను అందజేయడం జరిగింది.ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ జిల్లాలోని అన్ని పోలీస్ స్టేషన్ల పరిధిలో అధికంగా రోడ్డు ప్రమాదాలు జరిగే ప్రదేశాలను గుర్తించి అక్కడ నివారణా చర్యలను చేపట్టాలని సూచించారు.సంవత్సరం చివరలో ఎక్కువ గా రోడ్డు ప్రమాదాలు జరగకుండా నిత్యం వాహన తనిఖీలు చేపడుతూ,మద్యం సేవించి వాహనాలను నడిపే వారిపై స్పెషల్ డ్రైవ్ లు నిర్వహించి ప్రమాదాలను నివారించడంలో ప్రతి ఒక్కరూ భాద్యతగా విధులు నిర్వర్తించాలని సూచిం చారు. అనంతరం



అన్ని పోలీస్ స్టేషన్లలో నమోదైన పెండింగ్లో ఉన్న కేసుల వివరాలను అడిగి తెలుసుకున్నారు.పెండింగ్ కేసుల సత్వర పరిష్కారానికి ప్రతి కేసులో సమగ్ర దర్యాప్తును చేపట్టి భాదితులకు న్యాయం చేకూర్చాలని తెలిపారు.పోక్సో కేసులలోని నిందితులకు త్వరతగతిన శిక్ష పడే విధంగా కృషిచేయాలని సూచించారు. గంజాయి అక్రమ రవాణా,మట్కా,క్రికెట్ బెట్టిం గులు, కోడిపం దాలు లాంటి అసాంఘిక కార్యకలాపాలకు పాల్ప డే వారిపై చట్టపరంగా కఠిన చర్యలు తీసుకోవాలని సూచించారు.



# శ్రీరాగాలో సెమీ క్రిస్మస్ వేడుకలు

**భద్రాద్రి కొత్తగూడెం, మహా:** శ్రీ రాగా ప్లే అండ్ హై స్కూల్‌లో సెమీ క్రిస్మస్ వేడుకలు ఆనందోత్సాహాల మధ్య మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్లే స్కూల్ విద్యార్థులు ఫాన్సీ డ్రెస్సుల్లో శాంతా క్లాజ్, ఏంజిల్స్, మేరీమాత, యేసు క్రీస్తు వేషధారణల్లో సందడి చేసి అందరినీ ఆకట్టుకున్నారు. క్రిస్మస్ పండుగ శాంతి ప్రేమ సోదరభావానికి ప్రతీక అని ఈ సందర్భంగా స్కూల్ కరస్పాండెంట్ మల్లారపు వర ప్రసాద్ తెలిపారు. స్కూల్ డైరెక్టర్ మల్లారపు కవిత మాట్లాడుతూ క్రిస్మస్ పండుగ ఉద్దేశాన్ని వివరిస్తూ విద్యార్థులు మంచి విలువలను అలవర్చుకోవాలని సూచించారు. కార్యక్రమంలో విద్యార్థులు క్రిస్మస్ గీతాలు నృత్యాలు స్కిట్లు ప్రదర్శించి ప్రేక్షకులను అలరించారు.ఈ కార్యక్రమంలో స్కూల్ యాజమాన్యం, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొని వేడుకలను విజయవంతం చేశారు.



# ఘనంగా నూతన సర్పంచులకు సన్మానం

**పినపాక ,మహా:** మండల పరిధిలోని పాత రెడ్డిపాలెం, వెంకట్రావ్ పేట గ్రామ పంచాయతీల సర్పంచులకు మంగళవారం బలిజ సేవా సంఘం రాష్ట్ర అధ్యక్షులు డర్ర దామోదర్, ఉపాధ్యక్షులు గగ్గురి రమణ య్య ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. నూతన సర్పంచులు నాగ్ కుమారి, సింధూజ కి శుభాకాంక్షలు తెలుపుతూ.. శాలువతో సత్కరించి ఘనంగా



సన్మానించడం జరిగింది.ఈ సందర్భంగా వారు ఉద్దేశించి మాట్లాడుతూ భవిష్యత్తులో ఐక్యతను కొనసాగించాలని ,రాబోయే ఎన్నికలను జడ్పిటిసి,ఎంపిటిసి లను కూడా అత్యధిక మెజార్టీతో గెలిపించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఉపాధ్యక్షులు బొల్లె నరేష్, పినపాక మండల అధ్యక్షులు గగ్గురు ఖాదర్ బాబు, గ్రామ కుల పెద్దలు తోట నరసింహా,తోట రాంబాబు,వాజేడు మండల అధికార ప్రతినిధి బొల్లె ఆదినారాయణ, ములుగు జిల్లా ఇన్చార్జి ఆదినారాయణ,తోట రాజేష్, పానెం రామారావు,శ్రీకాంత్, తోట బాలకృష్ణ, పాపారావు,రాంబాబు,తోట రాజు,తోట బచ్చయ్య,తోటసూర్యం,సర్వేశ్వరరావు,సీతారాములు, కొప్పుల లక్ష్మణ్, ప్రవీణ్ సందీప్, హరీష్, యల్లయ్య, కన్నయ్య గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

FOLLOW: @ANNTELUGU
24-12-2025
WWW. EPAPER.MAHAADAILY.COM
భద్రాద్రి కొత్తగూడెం
మహా పత్రిక
ANN తెలుగు

# కొత్త సొసైటీలకు మోక్షం




- డీసీసీబీలను పెంచే యోచనలో ప్రభుత్వం
- కొత్త సొసైటీలను ఏర్పాటుకు రంగం సిద్ధం
- సెంబ్లీ ముంగిటకు సహకార పరపతి డెవలప్ మెంట్ బిల్లును ప్రవేశపెట్టనున్న ప్రభుత్వం
- ఈనెల 29న అసెంబ్లీలో అమోదం తెలిపే అవకాశం

తెలంగాణ ప్రభుత్వం కొత్త సంవత్సరంలో కొత్త పద్ధతులకు శ్రీకారం చుట్టేందుకు సిద్ధమైంది.. అందులో భాగంగానే రైతుల కోసం మరో కీలక నిర్ణయం తీసుకోనుంది.. సహకర పరపతి సంఘాలను విస్తరించేందుకు తెలంగాణ ప్రభుత్వం నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది. గ్రామీణ ప్రాంతాలకు ప్రాథమిక సహకార పరపతి సంఘాలు దూర ప్రాంతాల్లో ఉండటంతో పాటు అందుబాటులో లేక రైతులు ఇబ్బందులు పడుతున్న క్రమంలో  రైతులకు మరింత సులువుగా పరిపాలన అందించాలనే ఉద్దేశ్యంతో తెలంగాణ ప్రభుత్వం సహకర పరపతి సంఘాలను విస్తరించేందుకు ఏర్పాట్లు చేస్తోంది.. అందుకే తెలంగాణ మంత్రివర్గం మరో సంచలన నిర్ణయాన్ని ప్రకటించబోతున్నట్లు తెలుస్తోంది.. ప్రజలందరికి, రైతులకు తెలిసే విధంగా నేరుగా అసెంబ్లీలోనే సొసైటీల విస్తరణ జీవోను విడుదల చేసే ప్రక్రీయకు సీఎం కేసీఆర్ శ్రీకారం చుట్టినట్లు తెలుస్తోంది. ఇప్పటికే ఆలస్యమైందని భావిస్తున్న ప్రభుత్వం అత్యంత వేగవంతంగా సొసైటీలను విస్తరించాలని, అసెంబ్లీలో ప్రతిపాధించి అమోదించి చట్టసభల సాక్షిగా కాంగ్రెస్ ప్రభుత్వం రైతుల పక్షపాతి ప్రభుత్వం అనేవిధంగా చాటి చెప్పేందుకు రాష్ట ప్రభుత్వం ఏర్పాట్లు చేస్తోంది. తెలంగాణ ప్రభుత్వం రైతుల కోసం ఏం చేయబోతుందో..? సొసైటీల విస్తరణల ఎలా ఉండబోతుందో..? మహా పత్రిక ప్రత్యేక కథనం

కూసుమంచి, మహా

తెలంగాణ ప్రభుత్వం ఈ ఏడాది చివరిలో సంచలన ప్రకటన చేసే పరిస్థితి కనిపిస్తోంది.. ప్రాథమిక సహాకర పరపతి సంఘాలను, డీసీసీబీలను విస్తరించేందుకు రంగం సిద్ధం చేసింది. ఒక్కోక్క సొసైటీకి 5 నుంచి 10 కిలోమీటర్ల దూరంలో గ్రామాలను ఉండే విధంగా, రైతులకు సహాకార సంఘాల కార్యాలయాలు అందుబాటులో ఉండే విధంగా కొత్త సొసైటీలను ఏర్పాటు చేసేందుకు ప్రభుత్వం కసరత్తు చేస్తోంది.. అయితే ఈ ప్రక్రీయన ప్రభుత్వం, సంబంధిత అధికారులు మూడు నెలల క్రితమే నూతన సొసైటీలను, డీసీసీబీలను ఏర్పాటు చేసేందుకు కసరత్తు ప్రారంభించింది. ఏఏ గ్రామాలను ఏ సొసైటీ పరిధిలో  ఏర్పాటు చేయాలనే విషయంపై పూర్తి నివేదికను గత కొద్ది నెలల క్రితమే అధికారులు సిద్ధం చేశారు. గత నెల రోజుల క్రితం ఆ నివేదికను ప్రభుత్వానికి అందించినట్లు తెలుస్తోంది.

## కొత్త సొసైటీల ఏర్పాటుకు కేబినెట్ అమోదం

తెలంగాణ ప్రభుత్వం జిల్లాకో డీసీసీబీని, అలాగే  కొత్త సొసైటీలను ఏర్పాటు చేసేందుకు ప్రభుత్వం కసరత్తు చేస్తోంది. ఇప్పటికే అధికారులు నూతన డీసీసీబీలను ఏర్పాటు చేసే ప్రక్రియను పూర్తి చేసినట్లు తెలుస్తోంది. ప్రస్తుతం రాష్టంలో 10 డీసీసీబీలు మాత్రమే ఉన్నాయి. ఉమ్మడి జిల్లాకో డీసీసీబీ సొసైటీలు ఉండగా, వాటిని 25 నుంచి 30 డీసీసీబీలను ఏర్పాటు చేసేందుకు ప్రభుత్వం కసరత్తు చేస్తోంది. అలాగే ప్రతి 5 కిలోమీటర్ల నుంచి 10 కిలోమీటర్ల పరిధిలో ఒక సొసైటీ ఉండే విధంగా, 10 నుంచి 15 గ్రామ పంచాయతీలను కలిపి ఒక సొసైటీ, దూరప్రాంతాలైతే 5 నుంచి 10 పంచాయతీలను కలిపి ఒక సొసైటీలను ఏర్పాటు చేసేందుకు అధికారులు నివేదిక తయారు చేసినట్లు తెలిసింది. ఇప్పటికే పూర్తి స్థాయి నివేదికను ప్రభుత్వానికి, సీఎం రేవంత్ రెడ్డికి అందించినట్లుగా తెలుస్తోంది.

## అసెంబ్లీలో ప్రవేశపెట్టనున్న ప్రభుత్వం..?

నూతన డీసీసీబీలు, సొసైటీలను ఏర్పాటు చేసే విషయంపై సహాకర పరపతి సంఘాల సవరణ చట్టాన్ని ప్రభుత్వం అసెంబ్లీలో ప్రవేశపెట్టేందుకు రంగం సిద్ధం చేసినట్లు తెలుస్తోంది. అందులో భాగంగానే ప్రస్తుతం ఉన్న సొసైటీ, డీసీసీబీ పాలక వర్గాలను ప్రభుత్వం రద్దు చేసింది. అంతేకాకుండా ఈనెల 29న అసెంబ్లీ సమావేశాలను ఏర్పాటు చేసి, ఆ సమావేశంలో సహాకార పరపతి సంఘాల సవరణ బిల్లును ప్రవేశపెట్టాలని ప్రభుత్వం యోచనచేస్తోంది. అంతకంటే ఒక రోజు ముందుగా మంత్రి వర్గ సమావేశం నిర్వహించి అసెంబ్లీలో చర్చించే అంశాలను అమోదించే అవకాశం ఉంది.  సహాకార పరపతి సంఘాలను ఏర్పాటు చేసే విషయంపై చర్చించి, సభ్యుల అమోదంతో నూతన చట్టాన్ని రూపకల్పన చేసేందుకు ప్రభుత్వం క సరత్తు చేస్తోంది.

## పరోక్షపద్దతా..? ప్రత్యక్షపద్దతా..?

తెలంగాణ రాష్టంలో ఇప్పటి వరకు సహాకార పరపతి సంఘాలు, డీసీసీబీ పాలకవర్గాలను ప్రత్యక పద్దతిలో ఎన్నికలు జరుగుతున్నాయి.  సభ్యులందరు సొసైటీ చైర్మన్ ను ఎన్నుకోగా, సొసైటీ చైర్మన్లు డీసీసీబీ చైర్మన్ ను ఎన్నుకునే ప్రక్రియ ప్రస్తుతం కొనసాగుతోంది. ఇలాంటి ఎన్నికలకు ప్రభుత్వం పుల్ స్టాఫ్ పెట్టే అవకాశం కనిపిస్తోంది. కర్నాటకలో జరుగుతున్న విధంగా పరోక్ష పద్దతిలో నామినేటేడ్ గా పాలకవర్గాలను ఎన్నుకునే అవకాశం కనిపిస్తోంది. ఆ దిశగా ప్రభుత్వం అడుగులు వేస్తోంది. సహాకార పరపతి సంఘాల సవరణ చట్టాన్ని అసెంబ్లీలో ఏర్పాటు చేసి ఎన్నిక పద్దతి కాకుండా నామినెటేడ్ పద్దతిలో పాలకవర్గాలను ఏర్పాటు చేసే యోచనలో ప్రభుత్వం ఉంది. ఈ మేరకు ఇప్పటికే కసరత్తు చేసిన ప్రభుత్వం పూర్తి నివేదికను సీఎం రేవంత్ రెడ్డికి ఇచ్చారు. ఈ విషయంలో సానుకూలంగా ఉన్న సీఎం రేవంత్ రెడ్డి అసెంబ్లీలో ప్రస్తావించి సభ్యుల అభిప్రాయాలతో చట్టాన్ని సవరించేందుకు సీఎం రేవంత్ రెడ్డి రంగం సిద్ధం చేసినట్లు తెలుస్తోంది. అదే జరిగితే సొసైటీలకు, డీసీసీబీలకు మార్కెట్ కమిటీల వలే నామినేటేడ్ పదవులను కాంగ్రెస్ నాయకులు పొందే అవకాశం ఉంది.

## చట్టసభల్లో అమోదం లభిస్తుందా..?

సొసైటీలు, డీసీసీబీ పాలకవర్గాలను ఎన్నికల పద్దతిలో కాకుండా పరోక్ష పద్దతిలో ఎన్నుకునే విధాన్ని ప్రభుత్వం అసెంబ్లీలో  చట్టసవరణ కోసం బిల్లును ప్రవేశపెడితే సభ్యులు అమోదిస్తారా..? అనే సందేహాలు నెలకొన్నాయి. పరోక్ష పద్దతిలో పాలక వర్గాలను నియమించడం అంటే కేవలం అధికార పార్టీ నాయకులకు, కార్యకర్తలకు చైర్మన్లుగా, పాలక సభ్యులుగా నియమించే అవకాశం ఉంది. ఎన్నిక పద్దతి అయితే నేరుగా రైతులు, పార్టీలకు అతీతంగా పాలక వర్గాలను నియమించే అవకాశం ఉంది. అందుకే ఈ చట్టసవరణకు ప్రతిపక్ష పార్టీలు అంగీకరిస్తాయా..? చట్టసభల్లో బిల్లు పాస్ అవుతుందా..? అనే సందేహాలు నెలకొన్నాయి. పరక్ష పద్దతిలో పాలవర్గాలను నియమించే విధానం పట్ల విశ్లేషకులు బిన్నాభిప్రాయాలను వ్యక్తం చేస్తున్న పరిస్థితి కనిపిస్తోంది. చూద్దాం తెలంగాణ ప్రభుత్వం సహాకార పరపతి సంఘాల ఎన్నికలపై, సవరణలపై ఎలాంటి నిర్ణయం తీసుకోబోతుందో వేచి చూడాల్సిందే మరీ..?

# అందరి కృషితో సింగరేణి అభివృద్ధి

## సింగరేణి డైరక్టర్(ఆపరేషన్స్) ఎల్.వి.సూర్యనారాయణ

### కార్పొరేట్లో ఘనంగా సింగరేణి ఆవిర్భావ దినోత్సవ వేడుకలు






**భద్రాద్రి కొత్తగూడెం, మహా:** సింగరేణి అభివృద్ధికి సమిష్టి కృషి అవసరమని సింగరేణి డైరక్టర్(ఆపరేషన్స్) ఎల్.వి.సూర్యనారాయణ అన్నారు. సింగరేణి ప్రధాన కార్యాలయం ఆవరణలోని కార్పొరేట్ ఆధ్వర్యంలో మంగళవారం సింగరేణి ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిధిగా పాల్గొన్న సింగరేణి డైరక్టర్(ఆపరేషన్స్) ఎల్.వి.సూర్యనారాయణ మాట్లాడుతూ సింగరేణి ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా సింగరేణి వ్యాప్తంగా పనిచేస్తున్న కార్మికులు సూపర్వైజర్ సిబ్బంది అధికారులు కార్మిక సంఘాల నాయకులు వారి కుటుంబ సభ్యులు పాత్రికేయులు స్థానిక ప్రజలందరికీ శుభాకాంక్షలు తెలియజేశారు. 137 ఏళ్ల సుదీర్ఘ చరిత్ర కలిగిన సింగరేణి సంస్థ బలంగా నిలబడడానికి కారణం ఒక్క కాలం ఒక్క నిర్ణయం కాదని తరతరాల శ్రమ క్రమశిక్షణ పరస్పర నమ్మకమే సింగరేణి నిజమైన బలమన్నారు. ఈ ఏడాది మనం పని చేసిన పరిస్థితులు సులభమైనవి కావని వాతావరణ ప్రభావాలు సాంకేతిక సవాళ్లు మార్కెట్ మార్పులు ఇవన్నీ మన పనిని ప్రభావితం చేశాయన్నారు. అయినప్పటికీ భద్రతను ముందుంచుకొని అందుబాటులో ఉన్న వనరులను సమర్థంగా వినియోగించుకుంటూ ముందుకు సాగేందుకు ప్రయత్నించమన్నారు. ఈ ప్రయత్నంలో ప్రతి గని కార్మికుడు ప్రతి సూపర్వైజర్, ప్రతి అధికారి చూపిన బాధ్యతాభావం ప్రశంసనీయమన్నారు. ఇప్పటివరకు సింగరేణి ప్రధానంగా తెలంగాణ అవసరాలకు సేవలు అందించిందని చెప్పారు. అయితే కాలం మారుతున్నప్పుడు సింగరేణి తన అనుభవం, సామర్థ్యంతో మరెక్కడైనా ఉపయోగపడగలదా అన్న ప్రశ్న సహజంగానే వస్తుందని ఈ నేపథ్యంలో కీలక ఖనిజాలు, అనుబంధ రంగాల్లో అవకాశాలు ఉన్నాయా అనే అంశాన్ని మనం పరిశీలించడం ప్రారంభించామన్నారు. ఇవి ఇంకా ఆలోచన దశలోనే ఉన్నప్పటికీ భవిష్యత్తును నిర్లక్ష్యం చేయకుండా ముందే సిద్ధమవ్వాలన్న భావనతోనే ఈ ప్రయత్నం ముందుకు పోతుందని పేర్కొన్నారు. అలాగే శక్తి రంగంలో జరుగుతున్న మార్పులను గమనిస్తూ పునరుత్పాదక శక్తి, శక్తి సామర్థ్యం వంటి రంగాల్లో సింగరేణి ఏ పాత్ర పోషించగలదో అన్న దానిపై కూడా మనం ఆలోచన చేస్తున్నామని చెప్పారు. ఇవన్నీ సింగరేణి తన బాధ్యతను విస్తృతంగా అర్థం చేసుకునే ప్రయత్నాలుగా మాత్రమే చూడాలన్నారు. సింగరేణి బలం కేవలం ఉత్పత్తిలో కాదు మనుషుల్లో ఉందని, కార్మికుల భద్రత, సంక్షేమం, నైపుణ్యాభివృద్ధి ఎప్పటికీ మన ప్రధాన సమస్యలే అని చెప్పారు. ఇప్పటికే అమలులో ఉన్న పథకాలను మెరుగుపరచడం పని పరిస్థితులను మరింత సురక్షితంగా చేయడం ఇవన్నీ నిరంతర ప్రక్రియలు అన్నారు. ప్రమాదాలను పూర్తిగా తొలగించలేకపోయినా వాటిని తగ్గించేందుకు విశ్వ ప్రయత్నం చేస్తున్నామని తెలిపారు. జిఎం(పర్సనల్) వెల్ఫేర్ అండ్ సిఎస్ఆర్ జి.వి.కిరణ్ కుమార్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో డైరక్టర్(పి అండ్ పి) కే.వెంకటేశ్వర్లు, డైరక్టర్(ఈ అండ్ ఎం) ఎం.తిరుమల రావు, ప్రాతినిధ్య సంఘం(ఐఎన్టియూసి)సీనియర్ వైస్ ప్రెసిడెంట్ సి.త్యాగరాజన్, సింగరేణి సిఎంఓఏఐ ప్రెసిడెంట్ టి.లక్ష్మి పతి గౌడ్, కార్పొరేట్ పరిధిలోని వివిధ శాఖల జనరల్ మేనేజర్లు, వివిధ శాఖల అధిపతులు, యూనియన్ నాయకులు, ఉత్తమ అధికారి, ఉత్తమ ఉద్యోగులు, వారి కుటుంబ సభ్యులు, వెల్ఫేర్ సిబ్బంధి, ఎస్ అండ్ పిసి సిబ్బంది, సేవ సెక్రటరీలు, ఇతర అధికారులు, ఉద్యోగులు పాఠశాలల విద్యార్థులు పాల్గొన్నారు.



## బాధ్యతలు చేపట్టగానే.. పనులకు శ్రీకారం



**మణుగూరు, మహా:** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మణుగూరు మండలంలో నూతనంగా బాధ్యతలు స్వీకరించిన సర్పంచులు ప్రజా సమస్యల పరిష్కారానికి తక్షణమే చర్యలు చేపట్టి ప్రశంసలు అందుకుంటున్నారు. సమితి సింగారం, లంకమల్లారం గ్రామ పంచాయితీల్లో సర్పంచులు చేసిన సేవా కార్యక్రమాలు ప్రజల్లో విశేష స్పందనకు కారణమయ్యాయి. మణుగూరు మండలం సమితి సింగారం గ్రామ పంచాయితీ పరిధిలో రోడ్డు విస్తరణ, డివైడర్ నిర్మాణం, నూతన సెంట్రల్ లైటింగ్ పనుల సందర్భంగా జరిగిన తవ్వకాలలో మిషన్ భగీరథ పైప్‌లైన్ పైపులు పగలడంతో తాగునీటి సరఫరా నిలిచిపోయింది. ఈ సమస్యను గుర్తించిన గ్రామ పంచాయితీ సర్పంచ్ కలబోయిన మాధవరావు, ఉప సర్పంచ్ గాండ్ల సురేష్ లు వెంటనే స్పందించి సంబంధిత సిబ్బందితో పనులు పూర్తి చేయించి, గ్రామ ప్రజలకు తక్షణమే తాగునీటి సరఫరాను పునరుద్ధరించారు. కార్యక్రమంలో 11వ వార్డు సభ్యులు మాదాడి రాజేష్, 4వ వార్డు సభ్యురాలు ఉకే కృష్ణవేణి, పార్టీ సీనియర్ నాయకులు ఎస్ గణేష్ రెడ్డి, కృష్ణవేణి తదితరులు పాల్గొన్నారు. ఇక మరోవైపు లంకమల్లారం గ్రామ పంచాయితీలో ఇచ్చిన మాటను నిలబెట్టుకున్న సర్పంచ్ పూనెం రమేష్ ప్రజాసేవకు ఆదర్శంగా నిలిచారు. కార్యక్రమంలో గనిబోయిన సుధీర్, ములకల సుధీర్, పాయం రవి చంటి, నరేష్ తదితరులు పాల్గొన్నారు. ఇరువురు సర్పంచులు బాధ్యతలు చేపట్టగానే ప్రజా సమస్యలపై చూపిన చొరవకు పలువురు ప్రశంసలు కురిపిస్తుండగా, ఆరంభ ఉత్సాహంతోనే కాకుండా ఇదే సేవాభావాన్ని నిరంతరం కొనసాగించాలని మరికొందరు ఆకాంక్ష వ్యక్తం చేస్తున్నారు.

# ఘనంగా సింగరేణి దినోత్సవ వేడుకలు..

**మణుగూరు, మహా:** సింగరేణి కాలరీస్ కంపెనీ లిమిటెడ్ మణుగూరు ఏరియాలో సింగరేణి దినోత్సవ వేడుకలు మంగళవారం జనరల్ మేనేజర్ కార్యాలయ ప్రాంగణంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఏరియా జనరల్ మేనేజర్ దుర్గం రామచందర్ సింగరేణి పతాకాన్ని ఆవిష్కరించి ఉద్యోగులు, కార్మికులకు సింగరేణి దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సింగరేణి సంస్థ బొగ్గు ఉత్పత్తికే పరిమితం కాకుండా ఇతర రాష్ట్రాలకు విస్తరిస్తూ విద్యుత్ ఉత్పాదక రంగంలోనూ తన సత్తాను చాటుతోందన్నారు. కేంద్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న బొగ్గు గనుల వేలంపాటల్లో పాల్గొనే దిశగా సింగరేణి యాజమాన్యం సన్నాహాలు చేస్తోందని, పీకేఓసీ ఉపరితల గనిని వేలంపాటలో దక్కించుకునేందుకు ప్రణాళికలు సిద్ధం చేస్తున్నట్లు తెలిపారు. ఒడిశా రాష్ట్రంలోని నైని ఉపరితల గనిలో ఇప్పటికే ఉత్పత్తి ప్రారంభమైందని, అక్కడ థర్మల్ విద్యుత్ కేంద్రం స్థాపనకూ చర్యలు తీసుకుంటున్నట్లు వెల్లడించారు. కార్మిక సంక్షేమానికి సింగరేణి ఎల్లప్పుడూ పెద్దపీట వేస్తోందని, గైర్హాజరు ఉద్యోగులకు కౌన్సిలింగ్ నిర్వహిస్తూ విధుల పట్ల బాధ్యత పెంపొందించే ప్రయత్నం చేస్తున్నామన్నారు. గైర్హాజరు సంస్థ పురోగతికి అవరోధమని గుర్తించి ప్రతి ఉద్యోగి విధులకు సక్రమంగా హాజరై నాణ్యమైన, రక్షణతో కూడిన ఉత్పత్తికి కృషి చేయాలని సూచించారు. సీఎస్ఆర్ నిధుల ద్వారా మణుగూరు ప్రాంత అభివృద్ధికి చేపట్టిన పనులను ఆయన వివరించారు. ఇటీవల ప్రభుత్వ పాఠశాలలు, కళాశాలలకు 42 లక్షల రూపాయల వ్యయంతో ఫర్నిచర్ అందించామని తెలిపారు. పర్యావరణ పరిరక్షణలో భాగంగా ఇప్పటివరకు వెయ్యి 1,389 హెక్టార్లలో 5 కోట్ల 80 లక్షల రూపాయలు ఖర్చు చేసి 31 లక్షల 2 వేల 582 మొక్కలు నాటామని చెప్పారు. వాటి సంరక్షణకు ప్రత్యేక చర్యలు చేపట్టామని తెలిపారు. కట్టు వాగు, మెట్టు వాగు పూడికతీత పనులకు 83 లక్షల



25 వేల రూపాయలు, సమితిసింగారం, తిర్లపురం, ఎర్ర లక్ష్మయ్య కుంట, బెస్తగూడెం చెరువుల పూడికతీతకు 113 లక్షల రూపాయలు సీఎస్ఆర్ నిధుల మంజూరు చేసినట్లు తెలిపారు. పీవీ కాలనీ, బంగాలోస్ ప్రాంతాల్లో ఐదు ప్రదేశాల్లో చెరువుల తవ్వకానికి 41 లక్షల 30 వేల రూపాయలు ఖర్చు చేసినట్లు వెల్లడించారు. కోడి పుంజుల వాగు పూడికతీతకు యాభై 4 లక్షల 75 వేల రూపాయలు, నేతాజీ సుభాష్ చంద్రబోస్ స్టేడియం ప్రహరీ గోడ నిర్మాణం, ఓపెన్ జిమ్ ఏర్పాటుకు 24 లక్షల 64 వేల రూపాయలు మంజూరు చేసినట్లు చెప్పారు. అన్నారం గ్రామంలోని తిమ్మారెడ్డి కుంట, అన్నారం కుంట పూడికతీత పనులకు 70 లక్షల 83 వేల రూపాయలు కార్పొరేట్ పర్యావరణ బాధ్యత నిధుల కింద మంజూరు చేసినట్లు తెలిపారు. 2025 – 26 సంవత్సరానికి మణుగూరు ఏరియాకు నిర్దేశించిన 114 లక్షల 90 వేల టన్నుల బొగ్గు ఉత్పత్తి లక్ష్యాన్ని సాధించేందుకు ఉద్యోగులు, యూనియన్ నాయకుల సహకారంతో సమిష్టిగా కృషి చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో జీఎం కార్యాలయ ప్రత్యేక అధికారి బి శ్రీనివాస చారి, పీకేఓసీ పీఓ ఎం శ్రీరమేశ్, ఏరియా రక్షణ అధికారి డి వెంకట రామారావు, అదనపు జనరల్ మేనేజర్ ఐఈడీ సీహెచ్ రాంబాబు, కేపీయూజీ ఏజెంట్ జే వేణు మాధవ్, ఎంఎన్‌జీఓసీ ప్రాజెక్టు అధికారి ఈ శ్రీనివాస్, డిజీఎం పర్సనల్ ఎస్ రమేశ్, ఏరియా ఆసుపత్రి సీఎంఓ జ్యోతిర్మయి, సిఎంఓఏఐ జనరల్ సెక్రటరీ వి మధన్ నాయక్, సివిల్ డిప్యూటీ జనరల్ మేనేజర్ జి శివప్రసాద్, డీజీఎం ఫైనాన్స్ ఎం అనురాధ, డాక్టర్లు శేషగిరి, టి సురేష్, తదితరులు పాల్గొన్నారు.

FOLLOW: @ANNTELUGU
24-12-2025
WWW. EPAPER.MAHAADAILY.COM
భద్రాద్రి కొత్తగూడెం
మహా పత్రిక
ANN తెలుగు

# సత్తుపల్లి నియోజకవర్గంలో విద్యుత్ వెలుగులు

- రూ. 10.53 కోట్లతో విద్యుత్ వ్యవస్థ బలోపేతం
- తల్లాడ, కల్లూరు మండలాల్లో అభివృద్ధి పనులు
- నిరంతరాయ విద్యుత్ సరఫరాయే లక్ష్యం

**సత్తుపల్లి, మహా:** సత్తుపల్లి నియోజకవర్గ ప్రజలకు నాణ్యమైన, నిరంతరాయమైన విద్యుత్ అందించడమే లక్ష్యంగా తెలంగాణ ప్రభుత్వం భారీ నిధులను వెచ్చిస్తోంది. మంగళవారం నాడు నియోజకవర్గంలోని వివిధ మండలాల్లో నూతన విద్యుత్ సబ్-స్టేషన్ల నిర్మాణానికి ఉప ముఖ్యమంత్రి, ఇంధన శాఖ మంత్రి మల్లు భట్టి విక్రమార్క ఆధ్వర్యంలో అధికారికంగా శంకుస్థాపన కార్యక్రమం నిర్వహించబడింది. లో-వోల్టేజ్ సమస్యలను అధిగమించి, పెరుగుతున్న విద్యుత్ డిమాండ్‌కు అనుగుణంగా ఈ ప్రాజెక్టులను ప్రభుత్వం చేపట్టింది. సత్తుపల్లి నియోజకవర్గంలోని వినియోగదారులకు అంతరాయం లేని విద్యుత్ సరఫరాను నిర్ధారించేందుకు ప్రభుత్వం మొత్తం 10.53 కోట్ల రూపాయల అంచనా వ్యయంతో మూడు కొత్త 33/11కే వి విద్యుత్ సబ్-స్టేషన్లను మంజూరు చేసింది. ఇందులో భాగంగా తల్లాడ మండలంలో రెండు, కల్లూరు మండలంలో ఒక సబ్-స్టేషన్‌ను నిర్మించనున్నారు. తల్లాడ మండలంలోని పినపాక గ్రామంలో 2.69 కోట్ల రూపాయలతో, అలాగే అన్నారుగూడెం గ్రామంలో 1.92 కోట్ల రూపాయలతో నూతన విద్యుత్ కేంద్రాల నిర్మాణానికి పునాది వేశారు. అదేవిధంగా కల్లూరు మండలం లింగాల గ్రామంలో 5.92 కోట్ల రూపాయల భారీ వ్యయంతో మరొక సబ్-స్టేషన్ నిర్మాణం చేపట్టనున్నారు. ఈ నూతన సబ్-స్టేషన్ల ఏర్పాటు ద్వారా ప్రస్తుతం ఉన్న విద్యుత్ వ్యవస్థపై ఓవర్ లోడ్ సమస్య గణనీయంగా తగ్గనుంది. ముఖ్యంగా తల్లాడ, మిట్టపల్లి, ఏన్కూర్, పెద్దకోరుకొండి పరిధిలోని సబ్-స్టేషన్లకు ఈ కొత్త కేంద్రాల వల్ల ఉపశమనం లభిస్తుంది. వోల్టేజ్ నియంత్రణను మెరుగుపరచడంతో పాటు పవర్ ఫ్యాక్టర్ స్థిరీకరణకు ఈ ప్రాజెక్టులు ఎంతో దోహదపడతాయి. పొడవైన 33 కేవి ఫీడర్ల వల్ల తలెత్తే సాంకేతిక అంతరాయాలను అరికట్టి, నిరంతరాయంగా విద్యుత్ సరఫరా చేసేందుకు ఈ నిర్ణయం తీసుకోబడింది. ఈ అభివృద్ధి పనుల ద్వారా నియోజకవర్గంలోని సుమారు ఎనిమిది వేల మంది వినియోగదారులకు నేరుగా లబ్ధి చేకూరనుంది. తల్లాడ మండలంలోని పినపాక, అన్నారుగూడెం కేంద్రాల ద్వారా 4,454 మంది వినియోగదారులు ప్రయోజనం పొందనుండగా, కల్లూరు మండలంలోని లింగాల కేంద్రం ద్వారా మరో 3,520 మందికి మెరుగైన విద్యుత్ అందుతుంది. ఈ ప్రాజెక్టుల ద్వారా పినపాక, మంగాపురం, గొల్లగూడెం, అన్నారుగూడెం, గోపాలపేట, లింగాల టౌన్, యెర్రబోయినపల్లి , పాయపూర్ వంటి అనేక గ్రామాల ప్రజలకు విద్యుత్ ఇబ్బందులు తొలగిపోనున్నాయి. వ్యవసాయ, పారిశ్రామిక మరియు గృహ అవసరాలకు సరిపడా విద్యుత్ అందించడమే ఈ ప్రాజెక్టుల ప్రధాన లక్ష్యం అని అధికారులు వెల్లడించారు.





# బీఆర్ఎస్ నేతలకు ప్రజలే బుద్ధి చెబుతారు

- తెలంగాణ రైజింగ్‌ను చూసి ఓర్వలేకనే కేసీఆర్ విషం కక్కుతున్నారు
- అసెంబ్లీ అంటే కేసీఆర్‌కు ఎందుకంత భయం?
- 'తోలు తీస్తాం' అంటే చూస్తూ ఊరుకోం
- ఇందిరమ్మ రాజ్యంతోనే పేదల సంక్షేమం
- ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క





**తల్లాడ,మహా:** తెలంగాణ రాష్ట్రంలో ప్రజా ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ పథకాలకు ఆకర్షితులై ప్రజలు కాంగ్రెస్ వైపు నిలబడ్డారని, ఇటీవలి సర్పంచ్ ఎన్నికల్లో 85 శాతం మంది కాంగ్రెస్ మద్దతుదారులను గెలిపించడమే ఇందుకు నిదర్శనమని డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క అన్నారు. ఖమ్మం జిల్లా తల్లాడ మండలం పాత పినపాక గ్రామంలో పలు విద్యుత్ సబ్ స్టేషన్ల పనులకు శంకుస్థాపన చేసిన అనంతరం ఏర్పాటు చేసిన బహిరంగ సభలో ఆయన ప్రసంగించారు. బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ చేసిన వ్యాఖ్యలపై తీవ్రస్థాయిలో మండిపడుతూ, ప్రజాస్వామ్యంలో విమర్శలు హుందాగా ఉండాలని హితవు పలికారు. గత రెండు సంవత్సరాలుగా ఫామ్ హౌస్ కే పరిమితమైన కేసీఆర్, ఇప్పుడు బయటకు వచ్చి ప్రజా ప్రభుత్వంపై అనుచిత వ్యాఖ్యలు చేయడం సరికాదని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క విమర్శించారు. అభివృద్ధి పనులను చూసి ఆశీర్వదించాల్సింది పోయి, 'తోలు తీస్తాం' అంటూ మాట్లాడటం ఆయన దిగజారుడుతనానికి నిదర్శనమని మండిపడ్డారు. కేసీఆర్ ఎప్పుడు తోలు వలిచే ఉద్యోగంలో చేరారో చెప్పాలని ఆయన వ్యంగ్యాస్త్రాలు సంధించారు. అసెంబ్లీకి రావడానికి భయపడే కేసీఆర్, అక్కడ ప్రజా సమస్యలపై చర్చించకుండా మీడియా ముందుకు వచ్చి విషం కక్కుతున్నారని ధ్వజమెత్తారు. తాను ప్రతిపక్షంలో ఉన్న పదేళ్ల కాలంలో ఒక్కరోజు కూడా అసెంబ్లీకి గైర్హాజరు కాలేదని, బాధ్యత గల నాయకుడిగా ప్రజల గళాన్ని వినిపించానని ఈ సందర్భంగా గుర్తు చేశారు. రాష్ట్రవ్యాప్తంగా జరిగిన పంచాయతీ ఎన్నికల ఫలితాలు బీఆర్ఎస్ పార్టీకి చెంపపెట్టు అని భట్టి విక్రమార్క పేర్కొన్నారు. 94 నియోజకవర్గాల్లో ఎన్నికలు జరిగితే, 85 నియోజకవర్గాల్లో కాంగ్రెస్ మద్దతుదారులు భారీ మెజారిటీతో విజయం సాధించారని తెలిపారు. అసెంబ్లీ ఎన్నికల్లో ఓడించినా కేసీఆర్ తీరు మారలేదని, అందుకే పల్లె ప్రజలు మరోసారి కాంగ్రెస్ వైపు నిలబడి గట్టి బుద్ధి చెప్పారని అన్నారు. తెలంగాణ రాష్ట్రం ప్రస్తుతం 'రైజింగ్ తెలంగాణ'గా మారుతోందని, దేశవ్యాప్తంగా ఉన్న పారిశ్రామికవేత్తలు, నాయకులు రాష్ట్ర ప్రభుత్వ పనితీరును ప్రశంసిస్తున్నారని చెప్పారు. ఈ అభివృద్ధిని చూసి ఓర్వలేకనే, తమ ఉనికి ఎక్కడ కోల్పోతామో అన్న భయంతో కేసీఆర్ ఫామ్ హౌస్ నుండి బయటకు వచ్చి అవాకులు చవాకులు పేలుతున్నారని విమర్శించారు. సత్తుపల్లి నియోజకవర్గ అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి సారించినట్లు డిప్యూటీ సీఎం తెలిపారు. వ్యవసాయ ఆధారిత ప్రాంతమైన ఇక్కడ రైతులకు నాణ్యమైన విద్యుత్ అందించడమే లక్ష్యంగా మూడు సబ్ స్టేషన్లకు ఒకేసారి భూమి పూజ చేయడం ఒక పండుగ లాంటి విషయమన్నారు. నియోజకవర్గంలోని 86 వేల పైచిలుకు గృహ విద్యుత్ వినియోగదారులలో, 66 శాతం మంది అంటే సుమారు 55,885 మంది 200 యూనిట్ల ఉచిత విద్యుత్ పథకం ద్వారా లబ్ధి పొందుతున్నారని గణాంకాలతో వివరించారు. దీని కోసం రాష్ట్ర ప్రభుత్వం భారీగా నిధులు వెచ్చిస్తోందని, వ్యవసాయానికి ఉచిత విద్యుత్ కోసం సత్తుపల్లి నియోజకవర్గంలోనే 123 కోట్ల రూపాయలను ప్రభుత్వం విద్యుత్ శాఖకు చెల్లిస్తోందని స్పష్టం చేశారు. గత ప్రభుత్వం మహిళా సంఘాలను విస్మరించిందని, తాము అధికారంలోకి రాగానే ఏడాది కాలంలోనే 26 వేల కోట్ల రూపాయల వడ్డీ లేని రుణాలను పంపిణీ చేశామని భట్టి వివరించారు. పేదల కోసం 13,500 కోట్లు ఖర్చు చేసి 96 లక్షల కుటుంబాలకు సన్నబియ్యం అందిస్తున్నామని చెప్పారు. గత పాలకులు డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల పేరుతో పదేళ్లు కాలయాపన చేశారని, కానీ తమ ప్రభుత్వం ప్రతి ఇందిరమ్మ ఇంటికి 5 లక్షల రూపాయలు మంజూరు చేస్తోందని తెలిపారు. మొదటి విడతగా 4.5 లక్షల ఇళ్ల నిర్మాణానికి 22,500 కోట్లు కేటాయించామని పేర్కొన్నారు.

# కిన్నెరసాని ప్రకృతి సౌందర్యాన్ని ప్రపంచానికి తెలియజేయాలి

## జిల్లా కలెక్టర్ జితేష్ పాటిల్

**భద్రాద్రి బ్యూరో, మహా:** కిన్నెరసాని ప్రకృతి సౌందర్యాన్ని ప్రపంచానికి తెలియజేయాలి అని జిల్లా కలెక్టర్ జితేష్ పాటిల్ పిలుపునిచ్చారు. ఏరు రివర్ ఫెస్టివల్‌లో భాగంగా మంగళవారం ఆళ్లపల్లి మండలం రాయపాడు గ్రామం నుండి మొతలగూడెం వరకు కిన్నెరసాని రివర్ వాక్ కార్యక్రమాన్ని విజజయవంతంగా నిర్వహించారు. ఈ రివర్ వాక్‌లో యువత పెద్ద ఎత్తున ఉత్సాహంగా పాల్గొని కిన్నెరసాని నది పరిరక్షణ, పర్యావరణ సంరక్షణ, నదుల ప్రాధాన్యతపై ప్రజల్లో అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ జితేష్ పాటిల్ ట్రైనీ కలెక్టర్ సౌరబ్ శర్మ, యువతతో కలిసి రివర్ వాక్‌లో పాల్గొని వారితో మమేకమయ్యారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ కిన్నెరసాని నది జిల్లా జీవనాధారంగా ఉండటంతో పాటు పర్యావరణ సమతుల్యతకు కీలక పాత్ర పోషిస్తోందని అన్నారు. నది చుట్టూ ఉన్న పచ్చని అడవులు, సహజ వనరులు, జీవ వైవిధ్యం భవిష్యత్ తరాలకు కాపాడాల్సిన అమూల్యమైన సంపద అని తెలిపారు. ఈ ప్రకృతి సౌందర్యాన్ని సంరక్షించుకుంటూనే దేశ విదేశాలకు పరిచయం చేస్తే జిల్లాలో పర్యాటక రంగం మరింతగా అభివృద్ధి చెందుతుందని తెలిపారు. ఏరు రివర్ ఫెస్టివల్ ప్రధాన లక్ష్యం జిల్లాలోని నదుల, పర్యావరణ పరిరక్షణతో పాటు పర్యాటక రంగాన్ని అభివృద్ధి చేయడమేనని జిల్లా కలెక్టర్ స్పష్టం చేశారు. పర్యాటక రంగం అభివృద్ధి చెందితే స్థానిక యువతకు ఉపాధి అవకాశాలు పెరుగుతాయని రవాణా స్థానిక ఉత్పత్తుల విక్రయాల ద్వారా గ్రామీణ ఆర్థిక వ్యవస్థ బలోపేతం అవుతుందని వివరించారు. యువత సోషల్ మీడియా, డిజిటల్ వేదికల ద్వారా కిన్నెరసాని నది ప్రకృతి అందాలు, జిల్లాలోని పర్యాటక ప్రాంతాల విశిష్టతను ప్రపంచానికి తెలియజేయాలని కలెక్టర్ పిలుపునిచ్చారు. ఫోటోగ్రఫీ, వీడియోలు, డాక్యుమెంటరీలు, రీల్స్, బ్లాగుల ద్వారా ఈ ప్రాంతాన్ని పర్యాటకంగా అభివృద్ధి చేసేలా కృషి చేయాలని



సూచించారు. అదే సమయంలో నదులను కాలుష్యరహితంగా ఉంచడం, ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించడం ప్రతి పౌరుడి బాధ్యత అని అన్నారు. జిల్లాలో పర్యాటక రంగం అభివృద్ధి దిశగా పర్యావరణ పరిరక్షణకు తోడ్పడేలా ఇలాంటి అవగాహన కార్యక్రమాలు నిరంతరం కొనసాగుతాయని జిల్లా కలెక్టర్ ఈ సందర్భంగా తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా యువజన క్రీడా శాఖ అధికారి యం.పరంధామ రెడ్డి, స్థానిక అల్లపల్లి మండల ఎంపీడీవో శ్రీను, తహసిల్దార్ జగదీశ్వర ప్రసాద్, ఎంఈఓ సంతారావు, కృష్ణయ్య, గ్రామ సర్పంచ్ చిన్న పాపయ్య, పంచాయతే సెక్రెటరీ వరుణ్, టి ఎన్జీవోస్ ఉద్యోగ సంఘాల నాయకులు భార్గవ్ చైతన్య, అథ్లెటిక్స్ అసోసియేషన్ సెక్రెటరీ మహిధర్, నాగేంద్ర, ఆర్చరీ కోచ్ కల్యాణ్, సైకిలింగ్ నాగేశ్వర రావు, ఉదయ్ కుమార్, టైక్వాండో రమేశ్, ఎన్సిసి, ఎన్ఎస్ఎస్, స్థానిక యువత, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# పేదల ఉపాధీ దూరం చేస్తున్న మోడీ ప్రభుత్వం



**కారేపల్లి, మహా:** కేంద్రంలోని మోడీ ప్రభుత్వం పేదలకు ఉపాధీ దూరం చేస్తుందని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు కొండబోయిన నాగేశ్వరరావు విమర్శించారు. ఉపాధి హామీ చట్టాన్ని పథకంగా మార్చటాన్ని నిరసిస్తూ మంగళవారం మాణిక్యారంలో ఉపాధి హామీ కూలీలు నిరసన కార్యక్రమాన్ని చేపట్టారు. ఈసందర్భంగా వ్యకాస నేత నాగేశ్వరరావు మాట్లాడుతూ పార్లమెంట్లో విపక్షాల నిరసనల మధ్యలో మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని పేరు మార్చి వీబీ జిరామ్ జి బిల్లు గా బిజెపి ఆధ్వర్యంలోని ఎన్డీఏ ప్రభుత్వం ఆమోదించడం పని పొందే రాజ్యాంగ హక్కును హరించడమే అవుతుందన్నారు. పేదలను దృష్టిలో ఉంచుకోని 2005 వామపక్షాల మద్దతుతో యూపీఏ%-%1 ప్రభుత్వం మహాత్మా గాంధీ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని తీసుకవచ్చిందన్నారు. ప్రస్తుత ఎన్డీఏ బిజెపి ప్రభుత్వం ఉపాధి చట్టాన్ని రద్దు చేసి రాష్ట్ర ప్రభుత్వంపై ఆర్థిక భారాన్ని మోపటంతో పాటు ప్రజలకు పని గ్యారెంటీ ఊసు లేకుండా బిల్లును కేంద్ర బిజెపి ప్రభుత్వం తీసుకు రావడం ఆందోళనకరమన్నారు. కూలీలు పనిచేసే హక్కును హరించే ఉపాధి చట్టా సవరణను నిలుపుదల చేయాలని, ఉపాధి హామీ గ్యారెంటీ చట్టం యధా తథంగా కొనసాగించాలని వ్యకాస రాష్ట్ర వ్యాప్తంగా అందోళనకు పిలుపునిచ్చిందన్నారు. ఈ ఆందోళన పోరాటాలలో కార్మికులు పెద్ద సంఖ్యలో పాల్గనాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో వ్యకాస నాయకులు ఉపేందర్, రవి, నాగేశ్వరరావు వీరబాబు, సైదులు, లక్ష్మీ, ఉమావతి, సరస్వతి, పుల్లమ్మ, సుగుణమ్మ, నాగమణి తదితరులు పాల్గొన్నారు

# ప్రకృతి రైతుకు ఉత్తమ రైతు అవార్డు



**మణుగూరు, మహా :** కొత్తగూడెంలోని కృషి విజ్ఞాన కేంద్రంలో నిర్వహించిన కిసాన్ దివస్ కార్యక్రమంలో భాగంగా మణుగూరు మండలం అనంతారం గ్రామానికి చెందిన ప్రకృతి వ్యవసాయ రైతు ఎం గోవింద్‌కు ఉత్తమ రైతు అవార్డు లభించింది. కేవీకే కొత్తగూడెం శాస్త్రవేత్తలు, వ్యవసాయ అధికారుల ఆధ్వర్యంలో ఆయనను మంగళవారం ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా శాస్త్రవేత్తలు మాట్లాడుతూ.. గోవింద్ గత కొన్ని సంవత్సరాలుగా రసాయనాలు, పురుగుమందులు వినియోగించకుండా పూర్తిస్థాయిలో ప్రకృతి వ్యవసాయ పద్ధతులు అవలంబిస్తూ ఆదర్శంగా నిలుస్తున్నారని తెలిపారు. సబ్ సాయిల్ (అడుగు మట్టి) ఆధారంగా మట్టి ద్రావణాన్ని తయారుచేసి పంటలపై పిచికారీ చేయడం, ఆవు పేడ, ఆవు మూత్రంతో తయారుచేసిన ఘన జీవామృతం, ద్రవ జీవామృతం, వెల్లుల్లి కషాయం, మారడాకు కషాయం వంటి ప్రకృతి ద్రావణాలతో వరి పంట సాగు చేస్తున్నారని వివరించారు. తాను పండించిన వరిని స్వయంగా మర ఆడించి నేరుగా వినియోగదారులకు విక్రయించడం ద్వారా మంచి లాభాలు గడిస్తూ ఇతర రైతులకు మార్గదర్శకుడిగా నిలుస్తున్నారని పేర్కొన్నారు. కిసాన్ దివస్ సందర్భంగా ఆయన సేవలను గుర్తించి ఉత్తమ రైతు అవార్డుతో సత్కరించామని తెలిపారు. కార్యక్రమంలో కృషి విజ్ఞాన కేంద్రం శాస్త్రవేత్తలు డాక్టర్ టి భరత్, శివ, శరత్, మణుగూరు డివిజన్ సహాయ వ్యవసాయ సంచాలకులు బి తాతారావు పాల్గొన్నారు. అవార్డు సాధించిన రైతు గోవింద్‌ను మండల వ్యవసాయ అధికారి రాహుల్ రెడ్డి, మణుగూరు మండల వ్యవసాయ విస్తరణ అధికారి కొమరం లక్ష్మణరావులు ఈ సందర్భంగా ప్రత్యేకంగా అభినందించారు.

## సర్పంచ్ వార్డ్ మెంబర్‌కు ఎస్సీ కాలనీవాసుల ఘన సన్మానం



**కూసుమంచి, మహా:** మండల కేంద్రంలోని నూతన సర్పంచ్ కొండా కృష్ణవేణి- మహిపాల్, 6వ వార్డు మెంబర్ చెరుకుపల్లి వీరయ్య - రేవతి దంపతులను మంగళవారం ఎస్సీ కాలనీలో నలగాటి రామనాథం ఆధ్వర్యంలో కాలనీ పెద్దలు, యువత శాలువాతో ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన సర్పంచ్ కృష్ణవేణి, వార్డు మెంబర్ వీరయ్యలు మాట్లాడుతూ..మనమందరం కలిసి మెలిసి ఒక కుటుంబంలో ఉండి మన గ్రామాన్ని ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దుకుందామని, వార్డులో మరియు గ్రామంలో మౌలిక సదుపాయాల కల్పనలో కృషి చేసి అభివృద్ధికి బాటలు వేస్తామని అన్నారు. తమపై నమ్మకంతో ఓటు వేసి గెలిపించినందుకు గాను కృతజ్ఞతలు తెలిపారు. గ్రామ ప్రజలకు నిరంతరం అందుబాటులో ఉంటూ 6వ వార్డు లో ఎక్కడ ఏ సమస్య ఉన్నా పరిష్కార దిశగా తమ వంతు సహాయ సహకారాలు అందిస్తామని చెరుకుపల్లి వీరయ్య ఈ సందర్భంగా పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గోవింద ఎల్లయ్య, నలగాటి ఉపేందర్,గద్దల కాంతారావు, మహిళలు పాల్గొన్నారు.

## ఆవేదనలో కార్మిక కుటుంబాలు..



**మణుగూరు, మహా:** సింగరేణి సంస్థ 136వ ఆవిర్భావ దినోత్సవం రోజున సింగరేణి తల్లితో పాటు కార్మిక కుటుంబాలు ఆవేదనలో ఉన్నాయని ఏఐటియుసి మణుగూరు ఏరియా బ్రాంచ్ కార్యదర్శి వై రాంగోపాల్ ఆవేదన వ్యక్తం చేశారు. ఈ మేరకు మంగళవారం ఏరియాలోని గనుల వద్ద నల్ల బ్యాడ్జీలు ధరించి కార్మికులు నిరసన కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా వై రాంగోపాల్ మాట్లాడుతూ, చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ బాధ్యతలు చేపట్టిన నాటి నుంచి గత సంవత్సరం వరకు ప్రతి సంవత్సరం డిసెంబర్ ఇరవై మూడు నాడు సింగరేణి దినోత్సవ వేడుకలు అన్ని ఏరియాలలో ఘనంగా జరిగేవని తెలిపారు. ఆ వేడుకల్లో కార్మికులు, వారి కుటుంబ సభ్యులు, కాంట్రాక్ట్ కార్మికులు, పరిసర ప్రాంత ప్రజలు ఉత్సాహంగా పాల్గొనేవారని గుర్తు చేశారు. కానీ ఈ సంవత్సరం సింగరేణి యాజమాన్యం నిధులను తక్కువగా విడుదల చేసి వేడుకలను కేవలం జనరల్ మేనేజర్ కార్యాలయాలకే పరిమితం చేయడం వల్ల యావత్ కార్మిక వర్గం తీవ్ర నిరాశ, అసంతృప్తికి లోనైందన్నారు.